మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

డిప్యూటీ మేయర్‌పై ఆరోపణలు సరికాదు

జ్యోతినగర్, నవంబర్ 19: ఎన్టీపీసీ కృష్ణానగర్‌లో ఆలయ ట్రస్ట్ పేరిట ఉన్న భూ వివాదంలో రామగుండం డిప్యూటీ మేయర్‌పై చేస్తున్న ఆరోపణలు సరికాదని బీఆర్ఎస్ మున్సిపల్ కార్పొరేటర్లు, నాయకులు పేర్కొన్నారు. ఎన్టీపీసీలో మంగళవారం వారు మాట్లాడారు . ఐదురోజుల క్రితం ట్రస్ట్ సభ్యులు ఆలయ నిర్మాణ పనులు చేపట్టగా పక్క ప్లాటుకు చెందిన ఇందారపు శ్రీను నిర్మాణానికి అడ్డుపడ్డారని పేర్కొన్నారు. అక్కడున్న డిప్యూటీ మేయర్ అభిషేక్‌రావు, కాలనీవాసులపై హత్యాయత్నం చేశారని తెలిపారు. కేవలం కాలనీవాసిగా అందరితో కలిసి నిర్మాణ పనులకు హాజరైన డిప్యూటీ మేయర్‌పై తప్పుడు ఆరోపణలు చేయడాన్ని వారు ఖండించారు. ఆలయ నిర్మాణానికి అడ్డుపడుతూ ఆరోపణలు చేయడం తగదని హితవు పలికారు. కార్పొరేటర్లు ఎన్వీ రమణారెడ్డి, కల్వచర్ల కృష్ణవేణి, బీఆర్ఎస్ నాయకుడు బుర్ర శంకర్‌గౌడ్ ఇక్కడ మున్సిపల్ కార్పొరేటర్లు ఎన్వీ రమణారెడ్డి, కల్వచర్ల కృష్ణవేణి, బీఆర్ఎస్ నాయకులు బుర్ర శంకర్‌గౌడ్, ఈదునూరి పర్వతాలు, శంకర్, రవిగౌడ్, రాంపెల్లి శ్రీనివాస్, మెట్టుపల్లి అనిల్ రావు, సంధ్యారెడ్డి ఉన్నారు.

ఆలయ నిర్మాణానికి సహకరించాలి

ఇంటికి రూ.5వేల చొప్పున వసూలు చేసుకొని 2006లో ఆలయ ట్రస్ట్ పేరిట మూడు గుంటల భూమి కొనుగోలుతో రిజిస్ట్రేషన్ చేసుకున్నాం. తమ తర్వాత వచ్చిన ఇందారపు శ్రీను ముందు ప్లాటు కొనుగోలు చేసి ఆలయ నిర్మాణానికి అడ్డుపడుతున్నాడని, ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్‌ఠాకూర్ సహకరించాలని ఆలయ ట్రస్ట్ కమిటీ సభ్యులు, కాలనీవాసులు పేర్కొన్నారు. ఇక్కడ కాలనీవాసులు, ఆలయ కమిటీ సభ్యులు, కాలనీవాసులు మధుసుదన్‌రెడ్డి, ఎస్ ముత్యాలు, సాగర్‌రావు, రమాదేవి, తదితరులు ఉన్నారు.

23న జాబ్‌మేళా

పెద్దపల్లి కమాన్, నవంబర్ 19 : జిల్లాలోని నిరుద్యోగ యువతీ యువకులకు చొప్పదండి, పెద్దపల్లి ప్రాంతాల్లోని కృషి విజ్ఞాన్ ఫర్టిలైజర్స్‌లో ఉద్యోగాలు కల్పించేందుకు ఈ నెల 23న జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వైతిరుపతిరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కృషి విజ్ఞాన్ ఫర్టిలైజర్స్ సంస్థలో 40 సేల్స్ ఎగ్జిక్యూటివ్, నాలుగు ఫీల్డ్ డెవలప్‌మెంట్ అధికారులు, రెండు హెచ్ఆర్ పోస్టులు ఖాళీలుగా ఉన్నాయని పేర్కొన్నారు. ఎగ్జిక్యూటివ్ పోస్టులకు ఇంటర్, ఫీల్డ్ డెవలప్‌మెంట్ అధికారులకు బీఎస్సీ అగ్రికల్చర్, హెచ్ఆర్ పోస్టుకు ఎంబీఏ ఉత్తీర్ణులు అర్హులని పేర్కొన్నారు. పురుషులు 50 ఏళ్లు, మహిళలు 40 ఏళ్ల లోపు ఉండాలని సూచించారు. ఆసక్తి గల వారు ఈనెల 23న ఉదయం 11 గంటలకు పెద్దపల్లి కలెక్టరేట్‌లో సంబంధిత కార్యాలయానికి వచ్చి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. వివరాలకు 9908674056, 8985336947, 8121262441లలో సంప్రదించాలని పేర్కొన్నారు.

నేడు నీటి సరఫరా బంద్

పెద్దపల్లి, నవంబర్19: గౌరెడ్డిపేట వద్ద మెయిన్ పైప్ లైన్ మరమ్మతుల కారణంగా బుధవారం పెద్దపల్లి పట్టణంలో నల్లా నీరు సరఫరాలో అంతరాయం ఉంటుందని మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేశ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణ ప్రజలు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

విధులకు గైర్హాజరవుతున్న సిబ్బందిపై ఆగ్రహం

కేజీబీవీ విద్యార్థినులతో కలిసి భోజనం చేస్తున్న కలెక్టర్ కోయ శ్రీహర్ష

ఆరుగురిని సస్పెండ్ చేసిన కలెక్టర్

ముత్తారం, నవంబర్ 19 : కొద్ది రోజులుగా విధులకు గైర్హాజరవుతున్న మండల పరిషత్ సిబ్బందిపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆరుగురిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. మంగళవారం మండలంలో పర్యటించిన కలెక్టర్ ఎంపీడీవో కార్యాలయాన్ని తనిఖీ చేశారు. అటెండెన్స్ రిజిష్టర్ పరిశీలించారు. ఎలాంటి అనుమతులు లేకుండా విధులకు హజరు కాకపోవడంపై తీవ్రంగా పరిగణించారు. సీనియర్ అసిస్టెంట్ ఎండీ ఖాదర్ పాషా, జూనియర్ అసిస్టెంట్ నరేశ్, అటెండర్ ఫయాజ్ , కార్యదర్శులు సురేందర్, ఫయాజ్, జైపాల్‌లను సస్పెండ్ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. సీనియర్ అసిస్టెంట్ ఖాదర్ పాషా దాదాపు నాలుగు నెలల నుంచి, జూనియర్ అసిస్టెంట్ నరేశ్ నెల రోజులుగా, పంచాయతీ కార్యదర్శులు సురేందర్, ఫయాజ్ రెండు నెలలుగా, అటెండర్ ఫయాజ్ నెల రోజులగా విధులకు హాజరు కావడం లేదు. ఎంపీడీవో మెమో జారీ చేయగా సమాధానం ఇవ్వకపోవడంతో కలెక్టర్ వారిని సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

కొనుగోలు కేంద్రాల పరిశీలన

అంతకు ముందు కలెక్టర్ ముత్తారంతో పాటు మచ్చుపేట, మైదంబండలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఆయా కేంద్రాల్లో సన్న రకం ధాన్యం కొనుగోలు రిజిష్టర్లను తనిఖీ చేశారు. కేంద్రాల వద్ద అవసరమైన మేర గోనె సంచులు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉంచామని చెప్పారు. సన్న రకం ధాన్యానికి ప్రభుత్వం ప్రత్యేకంగా క్వింటాలుకు రూ. 500 బోనస్ ప్రకటించిందని, ఇది ప్రతి రైతు ఖాతాలో జమ చేయనున్నట్లు ప్రకటించారు. అన్నారు. మద్దతు ధరపై నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసిన వెంటనే సంబంధిత మిల్లులకు తరలించాలని, ఎటువంటి ఆలస్యం జరగడానికి వీలు లేదని ఆదేశాలు జారీ చేశారు. మచ్చేపేట, మైదంబండలో కొనుగోలు కేంద్రాలకు సరైన స్థలం లేక ఇబ్బందు పడుతున్నామని రైతులు కలెక్టర్ ఎదుట ఆవేదన వ్యక్తం చేశారు. స్థలం లేక రోడ్డు పైనే వడ్లు ఆరబోస్తున్నామని వివరించారు.

కేజీబీవీని సందర్శించిన కలెక్టర్

ముత్తారంలోని కేజీబీవీ పాఠశాలను కలెక్టర్ సందర్శించారు. గత నెల 27న కేజీబీవీలో 53 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. ఆ సమయంలో ప్రజాప్రతినిధులు, జిల్లా స్థాయి అధికారులు కేజీబీవీని పరిశీలించిన కలెక్టర్ మాత్రం ఇక్కడికి రాలేదు. మంగళవారం పాఠశాలకు వచ్చిన కలెక్టర్ విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి వారితో మాట్లాడి సమస్యలు ఏమైనా ఉన్నాయా అని అడిగారు. పాఠశాలలో సెప్టిక్ ట్యాంక్ వద్ద నీరు నిల్వ ఉండకుండా సైడ్ డ్రెయిన్ నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించాలని అధికారులకు సూచించారు. ఇక్కడ జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, డివిజనల్ పంచాయతీ అధికారి సతీశ్, ఎంపీడీవో సురేశ్, డివ్యూటీ తహసీల్దార్ షఫీ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

సర్వే త్వరగా పూర్తి చేయాలి

ముత్తారం, నవంబర్ 19: ఇంటింటా సర్వేను త్వరగా పూర్తి చేసి ఫారాలను మండల పరిషత్ కార్యాలయంలో అందజేయాలని డీపీవో వీరబుచ్చయ్య ఆదేశించారు. మండల కేంద్రంలో జరుగుతున్న ఇంటింటి సర్వేను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్యుమరేటర్లు తప్పులు లేకుండా ఫారాలు నింపాలని అన్నారు. అదేవిధంగా సర్వే పూర్తయిన పంచాయతీల్లో ఎవరైనా అందుబాటులో లేని కుటుంబాలు వారు ఉంటే గ్రామపంచాయతీ కార్యాలయంలో కార్యదర్శిని సంప్రదించాలని కోరుతూ గ్రామంలో డప్పు చాటింపు వేయాలన్నారు. అనంతరం గ్రామంలో వాడవాడన సందర్శించిన శానిటేషన్ వరిశీలించి, పనులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ప్రతిరోజు ఇంటింటి నుండి చెత్త సేకరణ చేస్తూ కంపోస్ట్ షెడ్డుకు తరలించాలని పంచాయతీ కార్యదర్శి సూచించారు. మంథని డీఎల్పీవో కే సతీశ్ కుమార్, ఎంపీవో బైరి కిరణ్, కార్యదర్శి నరేశ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ఘర్షణపై పోస్టుమార్టం..?

- వివరాలు సేకరిస్తున్న మంత్రి పీఏ
- క్రమశిక్షణ చర్యల కోసమేనా..?

కమాన్‌పూర్, నవంబర్ 19: మండల కేంద్రంలో నడిరోడ్డుపై కాంగ్రెస్ నాయకుల ఘర్షణ పడిన ఘటనపై మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు పర్సనల్ అసిస్టెంట్ (పీఏ) వివరాలు సేకరిస్తున్నట్లు తెలిసింది. సోమవారం మండల కేంద్రంలోని ఎస్‌బీఐ బ్యాంక్ ఎదుట నడిరోడ్డుపై కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వైనాల రాజు, సీనియర్ నాయకుడు గడప కృష్ణమూర్తిల మధ్య ఘర్షణ చోటు చేసుకుని పరస్పరం దాడి చేసుకున్న విషయం తెలిసిందే. ఒకే పార్టీకి చెందిన ఇద్దరి మధ్య విభేదాలకు అసలు కారణా లేంటి..? ఎందుకు వీరి మధ్య గొడవ జరిగింది..? వర్గ విభేదాలే కారణమా.. అనూహ్యంగా జరిగిందా.. ఉద్దేశ్యపూర్వకంగా జరిగిందా..? అనే విషయాలపై మండలంలోని పలువురి కాంగ్రెస్ నాయకులకు ఫోన్ చేసి ఘర్షణకు సంబంధించిన కారణాల గురించి వాకబు చేసినట్లు తెలిసింది. ఈ గొడవకు సంబంధించి ఏమైనా ఫొటోలు, వీడియోలు, సీసీ పుటేజీ లాంటివి ఉంటే పంపించాలని సూచించినట్లు తెలిసింది. అంతర్గతంగా లోతైన విచారణ నిర్వహిస్తుండడంతో పార్టీ పరంగా క్రమశిక్షణ చర్యలు ఏమైనా తీసుకోవడం కోసమేనా..? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇది ఇలా ఉంటే కమాన్‌పూర్ మండలంలో పార్లమెంట్ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీలో వర్గ విబేధాలు పురుడుపోసుకున్నాయి. వర్గ విభేదాల కూటముల మధ్య తరుచూ కార్యక్రమాల నిర్వహణలో పోటాపోటీ నెలకొంటున్నది. ఈ వర్గ విభేదాల పంచాయితీ మూలంగానే నాయకుల మధ్య ఘర్షణలు చోటుచేసుకుంటున్నాయనే వాదనలు వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీలో వర్గపోరు సహజమేనని కొందరు అంటుంటే.. సమిసిపోయేలా చర్యలు తీసుకోవాలని మరికొందరు కార్యకర్తలు అంటున్నారు. గత కొంతకాలంగా అగ్గికి ఆజ్యం పోసినట్లు కమాన్‌పూర్‌లో కాంగ్రెస్ వర్గపోరుతో రగిలిపోతుంది. ఇంకా ఎన్నాళ్లు ఈ వర్గపోరు కొనసాగుతుందో.. ఎప్పటికి ముగిసిపోతుందో వేచి చూడాల్సిందే.

మాట్లాడుతున్న బీఆర్ఎస్ మహిళా కార్పొరేటర్లు

ఎమ్మెల్యే మెప్పు కోసమే ఆరోపణలు

బీఆర్ఎస్ మహిళా కార్పొరేటర్ల ధ్వజం

గోదావరిఖని, నవంబర్ 19: కాంగ్రెస్ కార్పొరేటర్లు, నాయకులు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ మెప్పు కోసమే బీఆర్ఎస్ నాయకులపై అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని కార్పొరేటర్లు గాదం విజయ, జనగామ కవితా సరోజిని, బాదె అంజలి, కల్వచర్ల కృష్ణవేణి అన్నారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం వారు మాట్లాడారు. బీఆర్ఎస్ హయాంలో లబ్ధి పొందిన నాయకులు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చాక ఎమ్మెల్యే మెప్పు కోసం ప్రయత్నించడం విడ్డూరంగా ఉందన్నారు. చిరు వ్యాపారుల దుకాణాలను కూల్చివేయడమే కాంగ్రెస్ చేపడుతున్న పెద్ద అభివృద్ధి అని ఎద్దేవా చేశారు. రాయలసీమ వ్యక్తిని మేయర్ చేశారని కాంగ్రెస్ నాయకులు విమర్శించారని, ఇప్పుడు ఆ మేయర్ కాంగ్రెస్ కండువా కప్పుకున్నాడని దీనికి ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. ఇటీవల తమపై వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండించారు. కేసు విషయమై నోటీసు తీసుకున్నాక గంటల తరబడి ఠాణాలో నిర్బంధించి దూషించిన సీఐపై ఉన్నతాధికారులు ఫిర్యాదు చేశామన్నారు. ఇక్కడ బీఆర్ఎస్ నాయకులు ముద్దసాని సంధ్యారెడ్డి, గుర్రం పద్మ, రమ్యాయాదవ్, స్వప్న ఉన్నారు.

యైటింక్లయిన్ కాలనీ : అధికారులతో మాట్లాడుతున్న కార్పొరేట్ జీఎం

ఉత్పత్తి, ఉత్పాదకతపై సమీక్ష

గోదావరిఖని, నవంబర్ 19: సింగరేణి ఆర్జీ-1 ఏరియాలో ఉత్పత్తి ఉత్పాదకతపై రీజియన్‌లోని అన్ని విభాగాల అధికారులతో ఆర్జీ-1 కార్యాలయంలో ఎస్ వోటు సీఅండ్ఎండీ, జీఎం కోఆర్డినేషన్ జీఎం సుభాని సమీక్ష నిర్వహించారు. ఈ ఆర్థిక సంవత్సరం సాధించాల్సిన బొగ్గు ఉత్పత్తి, రవాణా, ఓవర్ బర్డెన్ తరలింపు నిర్దేశించిన ఉత్పత్తి, రవాణాకు సంబంధించిన ప్రణాళికలపై దిశా నిర్దేశం చేశారు. ఇక్కడ ఆర్జీ-1 జీఎం లలిత్‌కుమార్, క్వాలిటీ రీజియన్ బైద్య, ఎస్ ఓటు జీఎం గోపాల్‌సింగ్, ఏజెంట్ రమేశ్, ఓసీపీ 5 పీవో చంద్రశేఖర్, ఏజీఎం ఐఈడీ ఆంజనేయులు, ఎన్విరాన్‌మెంట్ అధికారి ఆంజనేయప్రసాద్, మేనేజర్లు, వివిధ శాఖల అధికారులు సాయిప్రసాద్, ధనలక్ష్మీబాయి, తదితరులు ఉన్నారు.

యైటింక్లయిన్‌కాలనీ, నవంబర్ 19 : ఆర్జీ-2 ఏరియా వార్షిక బొగ్గు ఉత్పత్తిపై కార్పొరేట్ కో-ఆర్డినేషన్ జీఎం సుభానీ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఏరియా జీఎం బండి వెంకటయ్యతో కలిసి జీఎం చాంబర్‌లో ఉత్పత్తి లక్ష్యాలు, తదితర అంశాలపై చర్చించి దిశానిర్దేశం చేశారు. వార్షిక లక్ష్య సాధనకు ముందస్తు ప్రణాళికలు రచించుకొని అమలు చేయాలని సూచించారు. సమావేశంలో ఎస్‌వోటు జీఎం రాముడు, ఇంజినీర్ నర్సింహరావు, డీజీఎం(ప) అనిల్ కుమార్, ఐఈడీ మురళీకృష్ణ, డీజీఎం(సివిల్) ధనుంజయ్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

స్పోర్ట్స్ మీట్‌లో సత్తా చాటిన మల్లాపూర్ విద్యార్థినులు

ప్రిన్సిపాల్ దేవసేనతో బహుమతులు సాధించిన విద్యార్థులు

ధర్మారం ,నవంబర్ 19: తెలంగాణ సాంఘిక సంక్షేమ జోనల్ స్పోర్ట్స్ మీట్‌లో మల్లాపూర్ బాలికల గురుకుల పాఠశాల విద్యార్థినులు సత్తా చాటారు. మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట గురుకుల పాఠశాలలో జోనల్ స్తాయి స్పోర్ట్స్ మీట్ నిర్వహించారు. అండర్-19 వాలీబాల్ విభాగంలో ఎల్ వైష్ణవి, బీ వైష్ణవి, శ్రావ్య, ఎం వైష్ణవి ప్రథమ స్థానంలో నిలిచారు. అథ్లెటిక్స్‌లో అభినయశ్రీ, 200 మీటర్ల పరుగు పందెంలో ఎం జ్యోతి పతకాలు సాధించారు. మంగళవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దేవసేన, వైస్ ప్రిన్సిపాళ్లు మాధవి, శ్రీలత, పీఈటీలు స్రవంతి ,స్వరూప అభినందించారు.

అన్నదానం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్

'కోరుకంటి' అన్నదానం

కోల్‌సిటీ, నవంబర్ 19: రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నదానం చేశారు. తన కుమార్తె ఉజ్వల జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక తిలక్‌నగర్‌లోని శ్రీ ధర్మశాస్త నిత్యాన్నదాన వేదిక వృద్ధాశ్రమంలో ముందుగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదానం చేశారు. పోచమ్మ మైదానంలో నిరాశ్రయులు, వృద్ధులు, నిరుపేదలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో మహిళా కార్పొరేటర్లు బొడ్డు రజిత, జనగామ కవిత, కృష్ణవేణి, గాదం విజయ, ముద్దసాని సంధ్యారెడ్డి, రమ్య, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

రూ. 5.91 కోట్ల బోనస్ చెల్లింపు..

పెద్దపల్లి, నవంబర్19: జిల్లాలో 1503 మంది రైతులకు రూ. 5.91 కోట్లు బోనస్ చెల్లించామని కలెక్టర్ కోయ శ్రీహర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని కొనుగోలు కేంద్రాల ద్వారా ఈనెల 14 నుంచి 18 వరకు 1503 మంది రైతుల నుంచి 1,18,260 క్వింటాళ్ల సన్న రకం వడ్లు కొనుగోలు చేసి క్వింటాలుకు రూ. 500 చొప్పున బోనస్ కింద రూ. 5,91,30,600 రైతుల ఖాతాలో జమచేసినట్లు వెల్లడించారు.

సుప్రీం కోర్టు తీర్పును ధిక్కరిస్తారా..?

కోల్‌సిటీ, నవంబర్ 19: ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా మాలలు పోరాటం చేస్తామనడం ఈ దేశ అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును ధిక్కరించడమేనని తెలంగాణ మాదిగ జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ వాసంపల్లి ఆనంద్‌బాబు అన్నారు. ఈమేరకు మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ పోరాటం ఈనాటిది కాదన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు అసెంబ్లీలో ఆమోదించి కేంద్రానికి సిఫారసు చేసిందని తెలిపారు. మాదిగల పోరాటానికి ఫలితంగా సుప్రీం కోర్టు వర్గీకరణ చేయాలని రాష్ట్రాలకు సూచించిందని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం కూడా సుప్రీం కోర్టు తీర్పును అనుసరించి వర్గీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని డిమాండ్ చేశారు.

తగ్గిన పత్తి రేటు

పెద్దపల్లి, నవంబర్19: పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్‌లో పత్తి రేటు రెండు రోజులుగా తిరోగమనంలో పయనిస్తుంది. క్వింటాలుకు గరిష్ఠ ధర సోమవారం రూ. 6832 కాగా, మంగళవారం రూ. 71 తగ్గి రూ.6761 పలికింది. మంగళవారం మార్కెట్‌కు 234 మంది రైతులు తీసుకు చ్చిన 1042 క్వింటాళ్ల పత్తిని వ్యాపారులు కొనుగోలు చేశారు. అత్యధికంగా రూ. 6761, అత్యల్పంగా రూ 5856 పలికిందని కార్యదర్శి దేవరాజ్ పృథ్వీరాజ్ తెలిపారు.

పుస్తక పఠనంతో మెరుగైన సమాజం

ఫర్టిలైజర్‌సిటీ, నవంబర్ 19: పుస్తక పఠనంతో మెరుగైన సమాజ నిర్మాణమవుతుందని, ప్రతి ఒక్కరూ పుస్తక పఠనాన్ని అలవాటు చేసుకోవాలని గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జై కిషన్ ఓజా సూచించారు. 57వ గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని కళాశాల లైబ్రీ సమాచార శాస్త్రాల విభాగం ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనను మంగళవారం ప్రారంభించారు. ఇక్కడ అధ్యాపకులు జీ సుబ్బారావు, ఐక్యూసీ కో ఆర్డినేటర్ సవిత, డాక్టర్ శారద, ఆంజనేయులు, డాక్టర్ ఎం నరేశ్, డాక్టర్ అజయ్‌కుమార్, డాక్టర్ కిరణ్మయి, డాక్టర్ సురేశ్, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ నరేశ్, సమతా, జేకేసీ మెంటర్ ఉషారాణి, లైబ్రరీ అసిస్టెంట్ గురుమూర్తి ఉన్నారు.

జయప్రదం చేయండి

జ్యోతినగర్, నవంబర్ 19: ఈ నెల 23,24 తేదిల్లో ఎన్టీపీసీలో నిర్వహించనున్న సీపీఎం జిల్లా మూడో మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి, మహాసభల ఆహ్వాన సంఘం గౌరవ అధ్యక్షుడు వై యాకయ్య కోరారు. ఎన్టీపీసీలోని సీఐటీయూ కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడారు. మహాసభల విజయవంతానికి ఆర్థిక సహకారం అందించాలని పార్టీ సానుభూతిపరులు, మద్దతుదారులను కోరారు. ఇక్కడ మహాసభల ఆహ్వాన సంఘం అధ్యక్షుడు నాంసాని శంకర్, ప్రధానకార్యదర్శి ఎం రామాచారి, కోశాధికారి ఎన్ భిక్షపతి, చీఫ్ పాట్రన్స్ ఏ ముత్యంరావు, గీట్ల లక్ష్మారెడ్డి, తుంగపిండి మల్లేశ్, రవీందర్, సాంబయ్య ఉన్నారు.

యాంటీ డ్రగ్స్‌పై అవగాహన

పోస్టర్లు విడుదల చేస్తున్న పోలీస్ అధికారులు

ఫర్టిలైజర్‌సిటీ, నవంబర్ 19: గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్‌హాలులో యాంటీ డ్రగ్స్‌పై కళాశాలల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. గోదావరిఖని ఏసీపీ ఎం రమేశ్, తెలంగాణ ఎన్ఏబీ డీఎస్పీ ఉపేందర్, సీఐ కృష్ణమూర్తి నిషేధిత మత్తు పదార్థాలతో కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. అనంతరం యాంటీ డ్రగ్స్ వాల్ పోస్టర్ విడుదల చేశారు. ఇక్కడ శ్రీ చైతన్య డిగ్రీ, గాంధీ, కాకతీయ కళాశాలలు, ఇతర కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

కేశోరాం కాంట్రాక్టు కార్మికుల నిరసన

పాలకుర్తి,నవంబర్19: బసంత్‌నగర్ కేశోరాం సిమెంట్ కర్మాగారం కార్మికులు దీపావళి బోనస్ కోసం మంగళవారం నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరయ్యారు. ఇటీవల యాజమాన్యం మార్పు తర్వాత కాం ట్రాక్టు కార్మికుల బోనస్ విషయంలో నిర్లక్ష్యం చూపుతున్నదని యూనియన్ అధ్యక్షుడు కౌశికహరి నిరసనలు చేపట్టాలని పిలుపునిచ్చారు. రెండురోజులు నల్లబ్యాడ్జీలతో నిరసన అనంతరం టూల్ డౌన్ సమ్మెతోపాటు, పూర్తిస్థాయిలో విధులు బహిష్కరించి సమ్మె చేస్తామని కౌశికహరి వెల్లడించా రు. యూనియన్ ప్రధానకార్యదర్శి మాదా సు శ్రీనివాస్, సభ్యులు పాల్గొన్నారు.

రెండోరోజూ స్కాట్ అండ్ గైడ్స్ శిక్షణ

గోదావరిఖని, నవంబర్ 19: పట్టణంలోని ఆర్సీవోఏ క్లబ్ సమీపంలోని బెడెన్ పావెల్ పార్కులో భారత్ స్కాట్ అండ్ గైడ్స్ కలర్‌పార్టీ శిక్షణ శిబిరం రెండో రోజూ కొనసాగింది. ఆర్జీ-1 పర్సనల్ మేనేజర్ కిరణ్‌బాబు మంగళవారం స్కాట్ అండ్ గైడ్స్ జెండాను ఎగురవేశారు. ఇక్కడ సీనియర్ పర్సనల్ అధికారి బంగారు సారంగపాణి, ఏఐటీయూసీ నాయకులు, వెంకటస్వామి, స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షకులు, సింగరేణి వ్యాప్తంగా వివిధ ఏరియాల నుంచి సింగరేణి పాఠశాలల విద్యార్థులు, స్కౌట్ మాస్టర్స్ భాస్కర్, శక్తికుమార్, దేవేందర్, స్వర్ణలత, కుమార్, బుచ్చయ్య, రాజయ్య, కుమారస్వామి, రేణుక ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-338964-All
CHANGE OF NAME
★I, Chandramohan Bojja, S/o. Ramesh Bojja, (Old Name), H.No. 10-1-12, New Urban Colony, Vemulawada, Rajanna Sircilla Dist. T.S my Name was changed to Devachandra Bojja S/o. Ramesh Bojja (New Name)
NTK-335457
★Addagatla Vanitha, D/o. Pochetti, (Old Name), my Name was changed to Penta Soumya W/o. Penta Srinivas (New Name) H.No. 8-6-MA0002, Markandeya Nagar, Vemulawada, Rajanna Sircilla Dist. T.S
NTK-335456
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

మరుగుదొడ్లు కంపు కొడుతున్నయ్..

నిరుపయోగంగా సామాజిక మరుగుదొడ్లు

జూలపల్లి, నవంబర్ 19 : మండలంలోని సామాజిక మరుగుదొడ్లు కంపు కొడుతున్నాయి. బహిరంగ ప్రదేశాల్లో మల, మూత్ర విసర్జనకు చెక్ పెట్టడానికి గత ప్రభుత్వం సంకల్పించింది. దాదాపు నాలుగేండ్ల కిందట 'స్వచ్ఛ భారత్ మిషన్' లో భాగంగా గ్రామానికో మరుగుదొడ్డి నిర్మించింది. ప్రస్తుతం నిర్వహణ లోపంతో అవి ఎందుకు పనికి రాకుండా పోతున్నాయి. అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం పరిసరాల శుభ్రత, ప్రజారోగ్యంపై అవగాహన కల్పించి సఫలీకృతమైంది.ఒకే చోట స్త్రీలు, పురుషులకు వేర్వేరుగా మరుగుదొడ్లు నిర్మించింది. ఒక్కో మరుగుదొడ్డి నిర్మాణానికి రూ. 1.75 లక్షల చొప్పున ఈజీఎస్, పంచాయతీ నిధులు ఖర్చు చేసింది. చాలా పంచాయతీలు మరుగుదొడ్ల నిర్వహణను మర్చిపోయాయి. వాటిని శుభ్రం చేయించడంలో అధికారులు ఏమాత్రం శ్రద్ధ తీసుకోవడం లేదని స్థానికులు పేర్కొంటున్నారు. నీటి సరఫరా కల్పించకపోవడంతో వినియోగంలో లేక మూలన పడ్డాయి. పైపులు పగిలి, తలుపులు విరిగి, దుర్వాసన వ్యాపిస్తుండడంతో అధికారుల నిర్లక్ష్యాన్ని వెక్కిరిస్తున్నారు. ఈ క్రమంలో పలువురు బహిరంగ ప్రదేశాల్లో మల, మూత్ర విసర్జన చేస్తూ పరిసరాలను కలుష